జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 8
నవంబర్ 2024



## ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల పట్టిక, సిటిజన్ చార్ట్, స్టాఫ్ వివరాలు ప్రదర్శించాలి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి

సూపర్వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

4



జిల్లాలోని ప్రతి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మందుల పట్టిక, సిటిజన్ చార్ట్, స్టాఫ్ వివరాలు ప్రదర్శించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రేరణ సమావేశ మందిరంలో సూపర్వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సమావేశం నిర్వహించి సూచనలు చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం పేద ప్రజల ఎదురుచూపులు

- మండల కేంద్రంలోని దళిత వాడలో ఒక ఇంటిలో ఐదారు కుటుంబాలు జీవనం
- మట్టి గోడలు, కురుస్తున్న ఇళ్లలో హృదయ విదారకంగా జీవనం
- తెలంగాణ రాష్ట్రంలోనే వెనుకబడిన తిరుమలాయపాలెం మండల కేంద్రానికి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలి
- కడు దుర్భర జీవనం కొనసాగిస్తూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్న దళితవాడ ప్రజలు





**తిరుమలయపాలెం, నవంబర్ 7, ప్రజా జ్యోతి :**
తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధికి నోచుకోని వెనకబడిన తిరుమలాయపాలెం మండల ప్రజలు కనీస జీవన ప్రమాణాలు లేని ఇండ్లలో అతి దుర్భరమైన, కడు ఇబ్బందికర జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఒకే చిన్న ఇంట్లో ఐదారు కుటుంబాల జీవనం. గడిచిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేతి దాకా వచ్చి చేజారిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రస్తుత ప్రభుత్వం - మిగతా3లో

## ప్రజల అవసరాలు, పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్ల అభివృద్ధి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
బోనకల్ మండల కేంద్రంలో పర్యటించి రోడ్డు విస్తరణ, పటిష్ట పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ప్రజల అవసరాల మేరకు, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బోనకల్ మండల కేంద్రంలో పర్యటించి బోనకల్ నుండి ఆళ్లపాడు రోడ్డు వరకు ఎస్టీ.ఎస్.డి.ఎఫ్. నిధులు 15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్టపరుచు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎక్కువ కాలం, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా నాణ్యతగా రోడ్డు పనులు చేపట్టాలని, ప్రజల అవసరాలకు తగ్గట్లుగా, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా జిల్లాలో రోడ్ల నిర్మాణం, వెడల్పు,



పటిష్టపరిచే కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
రూ. 8 కోట్ల 90 లక్షల వ్యయంతో చేపట్టిన బీ.టీ. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేసారు. గురువారం ఉప ముఖ్యమంత్రి

- మిగతా3లో



# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా వుండండి...మట్టా.





### గెలుపు మనదే కావాలి, కష్టపడిన ప్రతి ఒక్కరికి ఫలితం ఉంటుంది.

### వర్గ పోరు వీడండి.. ఏకతాటిపై రాండి.

### మనకు అండగా ముగ్గురు మంత్రులు ఉన్నారు...మట్టా.

సత్తుపల్లి నవంబర్ 7 ప్రజా జ్యోతి.: అతి త్వరలో రానున్న స్థానిక ఎన్నికలకు అందరూ సిద్ధంగా వుండి,గెలుపే ముఖ్యంగా పనిచేయాలని సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. బుధవారం రాత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో 5 మండలాల ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పిటిసి,ఎంపీపీ మున్సిపాలిటీ ఎలక్షన్లో మంచి విజయాన్ని సాధించి సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రులకు నియోజకవర్గం లో అత్యధిక స్థానాలు గెలిపించి బహుమతిగా అందించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి పదవులు వాటంతట అవే నడుచుకుంటూ వస్తాయని, ప్రతి ఒక్కరు లబ్ది పొందే సమయం వచ్చింది,కాబట్టి గ్రామాల్లో ఎవ్వరు గెలుస్తారు అనే విషయంలో సమిష్టిగా సమావేశము ఏర్పాటు చేసుకోని మీరే ఒక వ్యక్తిని ఎన్నుకోవాలని, ప్రత్యేక కమిటీల ద్వారా కూడా గెలిచే అభ్యర్థిని ఏర్పాటు చేసుకుంటే గెలుపు మరింత సులభతరం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారికి 100% ఫలితం ఇస్తున్నామని, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు ఆ దిశలోనే ఇచ్చామని, పాత కాంగ్రెస్ నాయకులను వదిలిపెట్టకుండా దేవాలయాలు వారికే ఇచ్చాము అని, ఆ ప్రాంతంలో ఏ సమావేశం జరిగినా మొదటి ప్రాధాన్యత వారికే ఫోన్ చేసి వస్తున్నామని సమాచారం ఇస్తున్నాము అని ,ఎమ్మెల్యే రాగమయి నేను చెరోపక్క, చెరొక దిశలో ప్రజల కోసం, ప్రజల శ్రేయస్సు కోసం ఎడతెరిపి లేకుండా కష్టపడుతున్నామని, ప్రజలు అభివృద్ధి సంక్షేమాలే మాకు ముఖ్యమని, ఏ సమస్య ఉన్న కచ్చితంగా తీరుస్తున్నామని,ప్రజల రుణం తీర్చుకునే సమయం మాకు వచ్చిందని, ప్రజా సంక్షేమం కోసం మా కుటుంబం ఏమి చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మీరు ఎన్నో అవమానాలు పొంది, గత 15 సంవత్సరాల నుండి పాతుకుపోయిన ఎమ్మెల్యేలు ఓడించే దిశగా నన్ను గెలిపించే,ప్రయత్నం గా మీరు ఎన్నో అవమానాలు పొంది నన్ను గెలిపించారు,కేవలం దృఢ సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, మేము గెలవడం మీకు ముఖ్యమైన ఉద్దేశంతో గెలిపించారు.కానీ మా కుటుంబానికి మీరందరూ గెలవడం ముఖ్యమని అప్పుడే మాకు సంతోషమని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం నుంచి ఏ కార్యాక్రమాన్ని తలపెట్టినా స్టేట్ లో టాప్ లెవెల్ లో ఉంటుందని, త్వరలో మండలంలో మీటింగ్ ఏర్పాటు చేసి, కమిటీ సభ్యులను తయారు చేస్తామని,పూర్తి పర్యవేక్షణ వారు చేస్తారని,సర్పంచ్ అభ్యర్థిగా నిలబడే వారిని పూర్తి సర్వే చేసిన తర్వాతే టికెట్ ఇస్తారని, టికెట్ ఇచ్చారు అంటే గెలుపు మన అకౌంట్ లో పడాలని అన్నారు. గత పార్లమెంట్ ఎలక్షన్ లో అభ్యర్థితో సంబంధం లేకుండా నియోజకవర్గంలో పగలు, రాత్రికి తేడా లేకుండా ఎంతో కష్టపడి అత్యధిక మెజారిటీ ఇచ్చామని,ఇదంతా మీ కృషేనని అన్నారు. మన నియోజకవర్గ ఎంతో అదృష్టమైన నియోజకవర్గం అని,మన జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఉండటం మన అదృష్టమని, అభివృద్ధి చేయడానికి దేనికైనా వెనకాడే వ్యక్తులు కాదని, ఏది అడిగినా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,బట్టి విక్రమార్క ,తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటివరకు కాదు అని అనలేదని, వారి సహకారంతో మరింత అభివృద్ధికి బాటలు వేస్తున్నామని కొనియాడారు. గ్రామాల్లో వర్గ పోరుకు పులిస్టాప్ పెట్టండి,అందరూ ఏకతాటిపై వుండి అత్యధిక సీట్లు సంపాదించుకుందాం. నేను రాగమయి ఉన్నంతకాలం ఎవ్వరికి ఏ కష్టం,ఏ నష్టం, రాకుండా పూర్తిగా ప్రజల కోసమే అంకితమై ఉన్నాము. అందరూ మంచిగా అర్థం చేసుకొని, ఒకే తాటిపై ఉండాలని,వేరే వారికి అవకాశం ఇవ్వొద్దని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనం దబాబు,చల్లగుండ్ల నరసింహారావు,గాదే చెన్నారావు,వెల్ది జగన్మోహన్రావు, మట్టా చెన్నారావు,రఫీ,మానుకోట ప్రసాద్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి,కోలగట్ల చెన్నారావు,కావేటి అప్పారావు, కంటే నాగలక్ష్మి, వంగరి రాకేష్ ,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు సీఎం జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి..ఎంఎల్ఏ మట్టా.



సత్తుపల్లి నవంబర్ 7 ప్రజా జ్యోతి. : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయాన ంద్ శుక్రవారం ఉదయం 09:30నిమిషాలకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి,పట్టణ,మండల,వేంసూర్ మండల,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,అత్యధిక సంఖ్యలో హాజరై ఆయన జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. సీఎం జన్మదినము సందర్భంగా ఆటో డ్రైవర్లకు సుమారు 1000 మందికి బియ్యం,నిత్యావసర సరుకులు పంపిణీ భారీ ఎత్తున ఉన్నది కాబట్టి ఆటో డ్రైవర్లు కూడా పాల్గొనవలసిందిగా ఆమె తెలిపారు.

## సాయిస్ఫూర్తి లో క్యాంపస్ ఇంటర్వ్యూలు.

### 28 మందికి ఉద్యోగ అవకాశాలు.




సత్తుపల్లి నవంబర్ 7 ప్రజా జ్యోతి. : మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగినాయి. ఈ ఇంటర్వ్యూలు స్పైడర్,సిఎస్,ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ డ్రైవ్ లో భాగంగా బెంగళూరు వారిచే రిక్రూట్మెంట్ ఏర్పాటు చేశారు. ఈ డ్రైవ్ కు 183 మంది విద్యార్థులు హాజరు అవగా,వీరికి గ్రూప్ డిస్కస్, టెక్నికల్ రౌండ్,హెచ్ ఆర్ ఇంటర్వ్యూలు ద్వారా 28 మందిని సెలెక్ట్ చేశామని, కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ లుతెలియజేశారు. వీరికి వార్షిక వేతనం 3.6 నుండి 5.5 లక్షల వరకు ఉంటుందన్నారు. వీరిని వివిధ సాఫ్ట్వేర్ డెవలపర్ గా వివిధ కేటగిరీలలో ఉద్యోగాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ కోర్స్ కంప్లీట్ అయిన తర్వాత ఉద్యోగాలలో జాయిన్ అవ్వవచ్చు అని, వీరికి 15 రోజులు ట్రైనింగ్ ఇస్తామని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఊటుకూరు శేషారత్నకుమారి మాట్లాడుతూ క్యాంపస్ రిక్రూట్మెంట్లో యువత ముందుండాలని,ఇంకా ముందు ముందు ఎన్నో ఉపాధి అవకాశాలు సాధించుకోవాలని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిర్దిష్టమైన లక్ష్యం తో, ఉన్నతమైన విలువలు కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని,ఇందులో భాగంగానే ఈరోజు తమ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ విధంగా క్యాంపస్ రిక్రూట్మెంట్ లో ఉపాధి అవకాశాలు కలిగిన విద్యార్థిని,విద్యార్థులను హీరోసంస్థ అధినేత, రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తి మేనేజింగ్ డైరెక్టర్ బండి పార్థసారథి రెడ్డి, ఉపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ బండి అన్విధ,వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు విద్యార్థులు ఘనం

# రివ్వు సమావేశం ,,జిల్లా వైద్యాధికారి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : సోమవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో పనిచేయుచున్న సూపర్ వైజర్లకు, ఫార్మాసిస్టులకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఐ.డి.ఒ.సి. నందు ప్రేరణ సమావేశమందిరంలో రివ్యూ సమావేశం జరిగింది. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కళావతి భాయి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోర్డు నందు మందుల పట్టికను, సిటిజెన్ చార్ట్ మరియు స్టాఫ్ వివరాలు డిస్ప్లే చేయాలని చెప్పారు. అలాగే పీ హెచ్ సి , సబ్ సెంటర్ పరిధి లో అందించే సేవలను హెచ్ఎంఐఎస్ పోర్టల్ నందు నమోదు చేసి లక్ష్యాలను సాధించాలని అన్నారు. ముఖ్యంగా ప్రణాళిక, కోల్డ్ చైన్ నిర్వహణ, వాక్సిన్ పంపిణి, ఇమ్యూనైజేషన్ షెడ్యూల్, ఏఐపీఐ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అలాగే ప్రతి గర్భిణీ, చిన్నారిని గుర్తించి సరైన సమయంలో సక్రమంగా టీకాలు అందించి ప్రతి లబ్ధిదారుణ్ణి యూ విన్ పోర్టల్ నందు నమోదు చేయాలని, ఖర్చు అయిన వాక్సిన్ ను ఎ విన్ పోర్టల్ లో తప్పనిసరిగ్గా నమోదు చేయాలని చెప్పారు. అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు జిల్లా లోఅమలు తీరు మెరుగు పరచి ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి వైద్యులు సిబ్బంది కృషి చేయాలని ఆమె చెప్పారు. అసంక్రమణ వ్యాధులను అరికట్టుటకు పరీక్షలు, చికిత్సలు మెరుగుగా చేయాలని, మందుల పంపిణి, విధానం లో లోపం లేకుండా లబ్దిదారులకు అందించాలని, ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ డేట్ చేయాలని ఆమె చెప్పారు తదనంతరం డీడియం పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఎలా నమోదు చేయాలో వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ చందునాయక్,డాక్టర్ రామారావు, సిహెచ్ఓ, హెచ్ ఈ ఓ, పి హెచ్ ఎన్ లు సిబ్బంది పాల్గొన్నారుజిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి,ఖమ్మం.దీని ప్రతిని అన్ని దిన పత్రికలకు ప్రచురునార్థం జిల్లా పౌర సంబందాల అధికారి ద్వారా పంపనైనది.

# అయ్యప్ప స్వాములకు సౌండ్ సిస్టం.

### అంగన్వాడీ స్కూల్ విద్యార్థులకు గ్రౌండ్ మ్యాట్ అందజేసిన హేమలత బాలాజీ నాయక్.





కారేపల్లి, నవంబర్ 07, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోనిపోలంపల్లి గ్రామపంచాయతికి చెందిన ధారావత్ హేమలత బాలాజీ నాయకులు వైరా శాసన సభ్యులు మలోత్ రాందాస్ నాయక్, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు, సూచనలతో పోలంపల్లి గ్రామపంచాయతీ లోని అయ్యప్ప స్వామి దీక్ష దారులు తమ భజనలకు అవసరమైన సౌండ్ సిస్టం లేక ఇబ్బంది గురి అవుతున్న విషయం ను PSR యూత్ మండల అధ్యక్షులు జరుపుల ధోని నాయక్ దారావత్ హేమలత బాలాజీ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వారు స్పందించి అయ్యప్ప స్వాములకు సౌండ్ సిస్టం అందించారు. అలాగే పోలంపల్లి తండా అంగన్వాడీ స్కూల్ నందు విద్యార్థులకు కింద కూర్చోడానికి ఇబ్బంది పడుతున్న విషయం ను స్కూల్ టీచర్ హేమలత బాలాజీ దృష్టికి తేవడం తో రెండు గ్రౌండ్ మ్యాట్ (చపా ) ను అంగన్వాడీ స్కూల్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అజ్మీరా యుగంధర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు గుగులోత్ కళ్యాణ్, PSR యూత్ సభ్యులు తదితులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.



కారేపల్లి, నవంబర్07, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన కల్తీ లింగమ్మ గత వారం రోజుల క్రితం అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. ఆమె దశదిన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాదారం గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ సభ్యులు భాగం రూప నాగేశ్వరరావు లింగమ్మ కుటుంబ సభ్యులకు రూ 5000 లను ఆర్థిక సహాయం చేసినారు. అనంతరం లింగమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు గుర్రం కిట్టు, చాగంటి అభిలాష్, నాగళ్ళ సీతయ్య,మూడు ఈశ్వరి, ఎల్లబోయిన కిట్టు, నిదిగొండా వెంకన్న ,పస్తం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పెన్సిల్ ఆర్ట్ చిత్రాలను ప్రారంభించిన మట్టా.





విద్యార్థుల్లో పెన్సిల్ ఆర్ట్ తో స్ఫూర్తి నింపిన చిత్రాలు.

సత్తుపల్లి నవంబర్ 7 ప్రజా జ్యోతి. : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 54వ జన్మదినోత్సవం (నవంబర్ 8) పురస్కరించుకొని స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో గురువారం ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రముఖ చిత్రకారిణి నిర్మల సాయి శ్రీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి 54వ జన్మదిన సందర్భంగా 54 చిత్రాలను ప్రదర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను చిత్రాల ద్వారా ప్రదర్శనలో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆశా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రాలు నేర్చుకోవడం వలన ఏకాగ్రత, జ్ఞాపకశక్తి ,మనశ్శాంతి కలగడం వంటి ప్రయోజనాలు చేకూరుతాయని, ఏకాగ్రత పట్టుదలతో ఏ పని చేసిన విజయం మీదే అవుతుందని మట్టా విద్యార్థులకు వివరించారు. చిత్రకారిణి జి. నిర్మల సాయి శ్రీ మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి ముఖచిత్రంతో కూడిన ప్రభుత్వ పథకాల చిత్రాలను గీయడానికి తనకు మూడు నెలలు సమయం పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు , నరుకుళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు బంధు, ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య పెన్షన్లు , విద్య అభివృద్ధి, గీత కార్మికులు, గొర్రెల కాపరులు , మత్స్యకారులకు చేయూత సంబంధించిన చిత్రాలను ఆర్ట్ ఎగ్జిబిషన్లో ప్రదర్శించారు.

# సమగ్ర కుటుంబ సర్వే తప్పులు లేకుండా చేయాలి... ఆర్డీవో.



సత్తుపల్లి నవంబర్ 7 ప్రజా జ్యోతి. : సమగ్ర ఇంటింటి,కుటుంబ సర్వే ఎన్యుమరేటర్లు తప్పులు లేకుండా, నాణ్యతగా సర్వేచేయాలని కల్లూరు కుటుంబ సర్వే నియోజకవర్గ ప్రత్యేక అధికారి,ఆర్డీవో రాజేంద్ర గౌడ్ అన్నారు. గురువారం సత్తుపల్లి తహసిల్దార్ యోగేశ్వరరావు అధ్యక్షతన స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పై మాస్టర్ ట్రైనర్లుగా ఎంపిక చేసిన సూపర్వైజర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో, వారికి కేటాయించిన ఎన్యుమరేటర్ బ్లాక్ లో గృహాలను గుర్తించి,ఇంటికి కుడి వైపున స్టిక్కర్లు అంటించే, ప్రాథమిక సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. శిక్షణ తీసుకున్న మాస్టర్ ట్రైనర్ సూపర్వైజర్లు శుక్రవారం మండలంలోని ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. జిల్లా నుంచి హైదరాబాదులో శిక్షణ తీసుకున్నా టి ఓ టి లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చారన్నారు. టి ఓ టి శిక్షణ తీసుకున్న డిఎస్ఓ శ్రీకాంత్, కల్లూరు ఎంపీడీవో చంద్రశేఖర రావు లు మాట్లాడుతూ సుమారు 150 గృహాలకు ఒక ఎన్యుమరేటర్ ను ఏర్పాటు చేశామని, పదిమంది ని పర్యవేక్షించడానికి ఒక సూపర్వైజర్ ని నియమించామని తెలిపారు. ప్రాథమిక సర్వే పూర్తి చేసి శనివారం నుంచి పూర్తిస్థాయిలో సర్వే ప్రారంభం అవుతుందన్నారు. సూపర్వైజర్లకు, ఎన్నిమరేట్లకు సర్వే చేయడానికి అవసరమైన వస్తువులను ఉంచిన కిట్టు ను అందించినట్లు తెలిపారు. కుటుంబం వివరాలను నమోదు చేయడానికి ప్రభుత్వం కోడ్ నెంబర్లతో రూపొందించిన పుస్తకాలను అనుసరించి కుటుంబ వివరాల షెడ్యూల్ ఫారం లో నమోదు చేయాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం వరకు ఎన్యుమరేటర్లు సేకరించిన డాటాను ఆన్లైన్ చేయడానికి డాటా ఎంట్రీ ఆపరేటర్ల నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు,ఎం.ఈ.ఓ నక్క రాజేశ్వరరావు, ఏ ఎస్ ఓ లు జ్యోతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే.

### కుటుంబ సభ్యులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించండి.

### ఎమ్మెల్యేమాలోత్ రాందాస్ నాయక్ .



కారేపల్లి, నవంబర్ 07, ప్రజా జ్యోతి: తెలంగాణలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. నేడు శుక్రవారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి మండల పరిధిలోని గృహ యజమానులు సర్వే నిమిత్తం అందుబాటులో ఉండాలని,ఈ సర్వేలో మహిళనే గృహ యజమానిగా గౌరవిస్తూ... సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,కుల, రాజకీయాలకుసంబంధించిన,సమాచారాన్ని సేకరించనున్నారని ఆయన అన్నారు.సర్వేలోని ముఖ్యాంశాలు సర్వేలో మొత్తం 75 ప్రశ్నలు ఉంటాయి.విద్యా వివరాలు,వైవాహిక స్థితి,దివ్యాం గుల వివరాలు,పశు సంపద,రేషన్ కార్డు నెంబరు,తాగునీటి వనరు, విద్యుత్ సదుపాయం వంటి అంశాలను నమోదు చేస్తారు.ఈ సర్వే ద్వారా తెలంగాణలోని కుటుంబ స్థితిగతులపై సమగ్ర సమాచారాన్ని ప్రభుత్వం సేకరించి,భవిష్యత్తు సంక్షేమ పథకాల రూపకల్పనలో ఉపయోపడే విధంగా రూపకల్ప చేస్తుందని ఆయన పేర్కొన్నారు.సర్వే సమయంలో ఆధార్ కార్డులు,రేషన్ కార్డ్,భూమి వివరాలకు ధరణి పాస్ పుస్తకాలు ఇతరత ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని మండల ప్రజలకు ఆయన తెలిపారు.

# ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల పట్టిక, సిటిజన్ చార్ట్, స్టాఫ్ వివరాలు ప్రదర్శించాలి

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి**

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి**

**సూపర్వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : జిల్లాలోని ప్రతి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మందుల పట్టిక, సిటిజన్ చార్ట్, స్టాఫ్ వివరాలు ప్రదర్శించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రేరణ సమావేశ మందిరంలో సూపర్వైజర్లు, ఫార్మాసిస్ట్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో అందించే సేవలను హెచ్ఎంఐఎస్ పోర్టల్ నందు నమోదు చేసి లక్ష్యాలను సాధించాలని అన్నారు. ప్రణాళిక, కోల్డ్ చైన్ నిర్వహణ, వాక్సిన్ పంపిణీ, ఇమ్యూనైజేషన్ షెడ్యూల్, ఏఇఎఫ్ఐ పై అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ప్రతి గర్భిణీ, చిన్నారిని గుర్తించి సరైన సమయంలో సక్రమంగా టీకాలు అందించి, ప్రతి లబ్దిదారున్ని యు విన్ పోర్టల్ నందు నమోదు చేయాలని, ఖర్చు అయిన వాక్సిన్ ను ఏ విన్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు అమలు తీరు మెరుగుపరచి ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అన్నారు. అసంక్రమణ వ్యాధులను అరికట్టుటకు పరీక్షలు, చికిత్సలు మెరుగుగా చేయాలని, మందుల పంపిణీ విధానంలో లోపం లేకుండా లబ్దిదారులకు అందించాలని, ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ డేట్ చేయాలని ఆమె తెలిపారు. అనంతరం డిడిఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నమోదులు చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. చందునాయక్, డా. రామారావు, సిహెచ్ఓ, హెచ్ఇఓ, పిహెచ్ఎన్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ సాగు లాభదాయకం





మండల వ్యవసాయ శాఖ అధికారి రాముడుగు.వాణి

పాలేరు నవంబర్ 07 ప్రజా జ్యోతి: కూసుమంచి మండలంలోని అగ్రహారం మునిగేపల్లి గ్రామాలలో రైతులకు పామాయిల్ పంట సాగుపై మండల వ్యవసాయ అధికారి రాముడుగు వాణి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో పామ్ ఆయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకున్నదని, కావున రైతులందరూ ఈ పంట సాగు చేసేందుకు మొగ్గు చూపాలని అలాగే నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటను సాగు చేసుకోవచ్చని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి సరిపడా నీటితో మూడు ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని , పామాయిల్ పంట వేసిన నాలుగో సంవత్సరం నుండి 20 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని, మొక్కలు, డ్రిప్పు మొదలైనవి సబ్సిడీలో అందుబాటులో కలవని రైతులకు ప్రస్తుతం సాగు చేస్తున్న వరి పత్తి మిర్చి వంటి పంటలు ఎదురవుతున్న కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్ వంశీకృష్ణ సాయిరాం రైతులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో మండలానికి 2500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి




## బి ఎస్ పి డిమాండ్

తిరుమలాయపాలెం, నవంబర్ 7, ప్రజా జ్యోతి : పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలానికి 2500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి కేటాయించాలని బీఎస్పీ జిల్లా నాయకులు వెన్నె బోయిన రమేష్, పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వరరావు డిమాండ్ చేశారు గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం కూసుమంచి మండలం లోని క్యాంపు కార్యాలయం లో గౌరవనీయులు రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మండల అధికారు ల తో, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, ము ఖ్య కార్యకర్త ల తో జరిగిన సమావేశం చెప్పిన అంశాలు ఎంత పెద్ద నాయకుడైనా మన స్వర్గులు పక్కన పెట్టి నిస్వార్ధంగా నిరుపేదలకు ఇందిరమ్మ గృహాల నిర్మాణ లబ్దిదారుల ఎంపికలో పార్టీలకు కులాలకు అతీతంగా కేటాయించాలి అన్న వారి మాటలను స్వాగతిస్తూ వారికి ధన్య వాదాలు తెలుపుతూ వారు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గం లో లబ్ధిదారుల ఎంపిక జరగాలని ఆకాంక్షించారు, ఈ మాటలు కూడా వాస్తవ రూపంలో ఫిల్డ్ లో జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని, అలాగే మంత్రి చెప్పినట్లుగా 3500 ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి కాకుండా మండలానికి 2500 చొప్పున నియోజకవర్గానికి మొత్తం పదివేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, అలాగే ప్రభుత్వం ఏదైతే నిర్ణయించిందో ఇళ్ల నిర్మాణానికి ఇస్తానన్న అమౌంట్ ఐదు లక్షలు కాకుండా ఇప్పుడున్న రేట్లకు అనుకూలంగా ఎనిమిది లక్షల నుండి 10 లక్షల వరకు పెంచే ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మంత్రి ఇచ్చిన మాట ప్రకారం త్వరితగతిన లబ్దిదారులను ఎంపిక చేసి, ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి అని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ట్రెసరరీ ఎన్నబోయిన రమేష్ యాదవ్, పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వర రావు, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే, నల్లగట్టు శంకర్, పల్లెల రాజేంద్ర ప్రసాద్, మట్టే బాలరాజు, పోలే పొంగు శ్రీకాంత్, పోలే పొంగు నాగరాజు, కొమ్ము కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# జై గౌడ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా... లయన్ వేముల నర్సింహారావు గౌడ్



పెనుబల్లి, నవంబర్ 07, (ప్రజాజ్యోతి): జై గౌడ సేన జాతీయ సంఘం తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా వంగామత్యాల బంజర పట్టణానికి చెందిన గౌడ పెద్దలు వేముల నర్సింహారావు గౌడ్ ని నియమిస్తూ నియామక పత్రాన్ని గౌడ ముద్దు బిడ్డ సినీనటులు తల్వార్ సుమన్ గౌడ్ చేతుల మీదుగా వేముల నర్సింహారావు గౌడ్ కి అందించిన జై గౌడ సేన జాతీయ అధ్యక్షులు డా. మోర్ల ఏడుకొండలు గౌడ్. ఈ కార్యక్రమం లో జై గౌడ సేన రెండు తెలుగు రాష్ట్రాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## అనారోగ్యంతో వృద్ధుడు ఆత్మహత్య.



సత్తుపల్లి నవంబర్7 ప్రజా జ్యోతి.: అనారోగ్యంతో ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని జవహర్ నగర్,కాలువ వొడ్డు లో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం అరవపల్లి అమరయ్య 80 గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో షెడ్డు కు తాడు తో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మృతుడికి భార్య రాములమ్మ,కుమారుడు కుమార్తె ఉన్నారు.

## ముమ్మరంగా సభ్యత్వ నమోదు నిర్వహించాలి.




కారేపల్లి , నవంబర్ 07, ప్రజా జ్యోతి: తెలుగుదేశం సభ్యత్వ నమోదు సింగరేణి మండలంలో ముమ్మరంగా చేపట్టాలని వైరా నియోజకవర్గ బాధ్యులు చలపతి అన్నారు. గురువారం మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో సభ్యత్వం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సింగరేణి మండలం లో అధిక మొత్తంలో సభ్యత్వ నిర్వహించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. త్వరలో రాష్ట్ర నాయకులు బక్కని నరసింహులు ఆధ్వర్యంలో భారీ స్థాయిలో వైరా నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలూరి రామారావు, వేములూరి కోట చారి, దూదిపాళ్ల భాస్కరరావు, ఉన్నం నాగేశ్వరరావు, అలెం వెంకటేశ్వర్లు, మోతుకూరి వెంకటేశ్వరరావు, దావా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పత్తి మార్కెట్ యార్డ్ ను తనిఖీ



### అదనపు కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని పత్తి మార్కెట్ యార్డ్ నందు క్రయ విక్రయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. పత్తి అమ్మకం నిమిత్తం రైతులు మార్కెట్ యార్డ్ కు తీసుకుని వచ్చిన పత్తి బస్తాల తేమ శాతం నిర్ధారించే మాయిశ్చర్ మీటర్లు ద్వారా తేమను పరిశీలించి, ధరల వ్యత్యాసాలను పరిశీలించి రైతులకు అధిక ధర పొందుటకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న సౌకర్యాలను తెలుసుకుని మార్కెట్ యార్డ్ కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టాలని మార్కెట్ కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించారు.

# ఎన్.సి.సి. విధుల కోసం శాశ్వత కార్యాలయ భవనం ఏర్పాటు







### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :రంలో పలు స్థలాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఖమ్మం త్రీ టౌన్ లోని పాత డిఈఓ ఆఫీస్ ప్రాంగణం, జిల్లా సబ్ జైళ్ల అధికారి కార్యాలయం ప్రాంగణం స్థలాలను సందర్శించారు. ఆయా ప్రదేశాలను కలియతిరిగి కార్యాలయం విధుల నిర్వహణకు అనుకూలతను కలెక్టర్ పరిశీలించారు. మరింత విశాలమైన స్థలాలను గుర్తించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్థానిక కాల్వ ఒడ్డు వద్ద మున్నేరు తీగల వంతెన బిడ్జ్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వైకుంఠదామం, కాల్వొడ్డు పరిసరాల ప్రాంతాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్లాన్ మ్యాప్ పై అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానికల ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కర్నల్ ఎస్.కె. భద్ర, కర్నల్ నవీన్ యాదవ్, జిల్లా జైళ్ల అధికారి జి. వెంకటేశ్వర్లు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ ప్రజలకు ఆదర్శంగా ఉండాలి..




### ఖమ్మం న్యాయవాది రామకృష్ణ..

తల్లాడ, నవంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్జీవో మోదుగు బాలకృష్ణను ఖమ్మం జిల్లా కోర్ట్ సీనియర్ ప్రముఖ న్యాయవాది, ఎస్బిఐ లైఫ్ అడ్వైజర్ ఉబ్బన రామకృష్ణ సన్మానించారు. గురువారం ఖమ్మంలోని ఆయన నివాసంలో శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్న బాలకృష్ణను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. మున్ముందు కూడా విస్తృతంగా సేవ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం జ్ఞాపికను బహుకరించి, డైరీని అందించారు. ఈ కార్యక్రమంలో బహుజన సేవా సంఘం సభ్యులు బోనాసి శ్రీనివాసరావు, గణేష్ తదితరులు ఉన్నారు.

## రైతులకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..





### సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ, నవంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్) : తల్లాడ మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. కుర్ణవల్లి, రామానుజవరం, తల్లాడ, అంజనాపురం గ్రామాలలో వరి ధాన్యం కేంద్రాలు ఐకెపి సెంటర్లు ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరా సంస్థ సన్న రకం వరి ధాన్యం రైతులు పండించిన సన్న వరి ధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాలకు 500 రూపాయలు బోనస్ గా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కాపా సుధాకర్ దున్నేటి వీరారెడ్డి, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, జిల్లా యువజన విభాగ నాయకులు అడపా అనిల్ చౌదరి, తూము నరసింహారావు, ఇన్చార్జి తాసిల్దార్ వనజ, ఎంపీడీవో చంద్ర మౌళి, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ డైరెక్టర్లు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...మట్టా.

## డ్వాక్రా మహిళలకు పెరటి కోళ్లు పంపిణీ.

సత్తుపల్లి నవంబర్7 ప్రజా జ్యోతి. :స్వయం సహాయ సంఘాలకు అండగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. గురువారం సత్తుపల్లి,వేంసూర్ మండల స్వయం సహాయక సభ్యులకు,మహిళా శక్తి మదర యూనిట్, ఐకెపి ఆధ్వర్యంలో చోడవరం లో పెరటి కోళ్లను పంపిణీ చేశారు. రెండు మండలాల స్వయం సహాయక సంఘాల సభ్యులకు 4 వేల సోనాలి, ఆశిల్ కోడి పిల్లలను అతి తక్కువ రేటు 35 రూపాయలకు ఒకటి చొప్పున,ఒక్కొక్కరికి 20 కోడి పిల్లలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా నిలబడాలని ఉద్దేశంతోటి, ఇంత సబ్సిడీ ఇచ్చిందని,కేవలం ఆరు వారాల్లోనే మంచి రేటు ఒక్కొక్క దానికి సోనాలి కి 140, ఆశిల్ కి105 రూపాయల వరకు వస్తుందని,వారికి చేదోడుగా ఈ వ్యాపారం ఉంటుందన్నారు. వీటిని తినడం వలన పోషక విలువలు,మంచి ఆరోగ్యం ఉంటుందని, వీటి గుడ్లు కూడా మంచి పోషక విలువలు కలిగి ఉంటాయని,ఇలాంటి



అవకాశాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా వృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,ఐకెపి ఏపీఎంలు సుబ్బారావు, శ్రీనివాసరావు రైతులు సోమిరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సిసిలు ప్రసాద్ రావు,భాస్కర్, చెన్నారావు,శ్రీనివాస్, నరేందర్,ఎమ్మెస్ ప్రెసిడెంట్ వెంకాయమ్మ,అకౌంటెంట్ అరుణ శ్రీ,వివో ఏలు సురేఖ, ప్రసాదు,సత్యం,గ్రూప్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# బీరోలు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

## తిరుమలయపాలెం తహసిల్దార్ పీవీ రామకృష్ణ

తిరుమలాయపాలెం, నవంబర్ 7, ప్రజా జ్యోతి : ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తిరుమలాయపాలెం తాసిల్దార్ పీవీ రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ వైపు కుటుంబ బాధ్యతలు చూస్తూనే మరో వైపు మహిళలు వ్యాపారాల్లో రాణిస్తున్నారు. మహిళ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు బాధ్యతలు అప్పగించింది. మండల వ్యాప్తంగా ఐకేపీ ఆధ్వర్యంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తూ లాభాల బాట పడుతున్నారు. తమకు సాధ్యం కానిది లేదనే రీతిలో ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గురువారం రైతులను సమన్వయం చేసుకుంటూ సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో రవాణా చేశారు. అన్నదాతల డబ్బులు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు మండలంలోని 9 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8 కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు మాత్రమే కొనుగోలు చేస్తారు అని పాతర్లపాడు లోని ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద లావు రకం, సన్నరకం కొనుగోలు చేస్తారని ధాన్యంను క్వింటాకు లావు రకముకు రూ 2,300, సన్న రకముకు 2,320 చొప్పున ప్రభుత్వంవారు



(కనీస మద్దతు ధరకు) కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు వారి పంటకు కనీస మద్దతు ధర పొందాలంటే, పంట కోసిన తర్వాత, సేకరించుటకు ముందు, ధాన్యమును శుభ్రం చేసి ఆరబెట్టాలని, ధాన్యం యొక్క నాణ్యత ప్రమాణాలపై ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి, ఏపీఎం అలివేలుమంగ, ఏఈఓ రమేష్, సీసీ బండ్ల నాగేష్, మిరియాల విక్రం రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, కమటం లక్ష్మణ్, గుండా రఘురాం రెడ్డి, ఉప్పల శ్రీనివాసరెడ్డి, కంచర్ల సత్యనారాయణ రెడ్డి, ఉండ శ్రీనివాస్ రెడ్డి, లింగమల్ల వీరయ్య, వివో ఏలు మాధురి, శ్రీలత, కృష్ణకుమారి, నవిల, ఉమా, సమైక్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలం

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్లు మంజూరు

## సీఎం రేవంత్ రెడ్డి పాలన అమోఘం

## ప్రభుత్వ పథకాలు అమలు పట్ల కాంగ్రెస్ నాయకులు షేక్ దావూద్ హర్షం



తిరుమలాయపాలెం, నవంబర్ 7, ప్రజా జ్యోతి : కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని మండల కాంగ్రెస్ నాయకులు షేక్ దావూద్ డాన్ హర్షం వ్యక్తం చేశారు, గురువారం విలేకరులతో మాట్లాడుతూ , రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన అమోఘమని, ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, ఎప్పుడైనా పేదలకు కాలనీ ఇండ్లు, స్థలాలతో కూడిన ఇండ్లు వస్తున్నాయంటే అది భారతదేశంలో స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమైందని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే 6 గ్యారంటీలు అమలు చేయడం పట్ల షేక్ దావూద్ సిఎం రేవంత్ రెడ్డికి, ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, తిరుమలాయపాలెం మండలంలో గల కాంగ్రెస్ నాయకులందరూ ఐక్యంగా పనిచేసి ,రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో 100కు 100% ఏకగ్రీవం అయ్యేవిధంగా కృషి చేయాలని, అందరిని కలుపుకొని పోవాలని, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు షేక్ దావూద్ డాన్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## నవంబర్ 8 నుంచి ఇంటింటి సర్వే జిల్లాలో ప్రారంభించాలి

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. సర్వే నిర్వహణకు నిర్దేశించిన ఫార్మాట్ లో ఫారం లు సిద్ధమయ్యాయా, సర్వే సిబ్బందికి అవసరమైన పరికరాలు, స్టేషనరీ ఐటెమ్స్ పంపిణీ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 8 నుంచి ఖమ్మం జిల్లాలో ఇంటింటికి తిరుగుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ ప్రారంభించాలని అన్నారు. ఖమ్మం నియోజకవర్గం వర్గానికి జెడ్పీ డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, ఖమ్మం కార్పొరేషన్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వైరా నియోజకవర్గానికి ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మధిర నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ అధికారి ఖమ్మం నర్సింహారావు, సత్తుపల్లి నియోజకవర్గానికి ఆర్డిఓ కల్లూరు రాజేందర్ లు ఇంచార్జి లుగా ఉంటారని అన్నారు. సర్వే ప్రాముఖ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. అసెంబ్లీ ఇంచార్జి అధికారులు ఏదైనా శాఖ నుంచి సరైన స్పందన లేకపోతే సమాచారం అందిస్తారని, వెంటనే పనితీరు మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేటర్లు పూర్తి స్థాయిలో బాధ్యతలను స్వీకరించి సర్వే పనులు ప్రారంభించేలా సన్నద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నియమించిన ఎన్యుమరేటర్లు వెంటనే రిపోర్టు చేసేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేకు రిపోర్ట్ చేయని ఎన్యుమరేటర్లకు గల కారణాలను సంబంధిత శాఖ అధిపతులు నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే విధులు చాలా తప్పనిసరి



అని, ఇది వాలంటరీ పని కాదని తప్పనిసరిగా చేయాల్సిన బాధ్యతని, దీనిపై నిర్లక్ష్యంగా వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, సర్వే నిర్వహణకు ప్రాథమికంగా అవసరమైన సామాగ్రి, ప్రశ్నావళి ఫార్మాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సర్వే నిర్వహణకు నియమించిన ఎన్యుమరేటర్లు విధులకు హాజరయ్యే విధంగా సంబంధిత శాఖాధిపతులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**కమాన్ పూర్ :** యువత విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు.గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పాలకుర్తి మండలం లోని కుక్కలాగూడూరు జడ్పీఎస్ఎస్ హై స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్ మరియు ఇంచార్జ్ హెడ్ మాస్టర్ సురేందర్ , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు హోటళ్లలో తనిఖీలు..నోటీసుల జారీ

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ లోని హోటల్స్, రెస్టారెంట్స్ పై జీహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారుల నాన్ స్టాప్ దాడులు నిర్వహించారు. మూసాపేట్ కృతుంగ రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేసారు. కిచెన్ లో ఎలుకలు, బొద్దింకలు ఉన్నట్లు గుర్తించారు. కిచెన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని నిర్ధారించారు. కుళ్లిన చికెన్ ను కృతుంగ హోటల్ నిర్వాహకులు. రోజుల తరబడి ఫ్రిజ్ లో నిల్వ ఉంచారు.ష మరోవైపు, ఓల్డ్ సిటీ సంతోష్ నగర్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. శ్రీ రాఘవేంద్ర, ఉడిపి, సంతోష్ డాబా రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు జరిపారు. హోటల్స్ కిచెన్ లో బొద్దింకలు గుర్తించారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు గుర్తించారు. కుళ్లిపోయిన కూరగాయలతో వంట చేస్తున్నారు. ఫంగస్ వచ్చిన అల్లం ను స్టోర్ రూమ్ లో గుర్తించారు. ఆహార పదార్థాల్లో మోతాదుకు మించి ఫుడ్ కలర్స్ వినియోగిస్తున్నారు. కిచెన్ లో అపరిశుభ్రమైన వాతావరణం వుంది. దాంతో హోటల్స్, రెస్టారెంట్ల నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు.

## రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

-మొదటిపేజీ తరువాయి

చింతకాని మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులు అంచనా వ్యయం 5 కోట్ల 40 లక్షల నిధులతో చేపట్టిన నాగులవంచ తిర్లాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి చింతకాని వయా తుమ్మలచెరువు బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగులవంచ నుండి తిమ్మినేనిపాలెం తిర్లాపురం క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు పనులకు నాగులవంచ వద్ద శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టి, అగ్రిమెంట్ సమయం లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం పేద ప్రజల ఎదురుచూపులు

-మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కి ప్రణాళికలు కొనసాగుతుండడంతో చర్చోప చర్చలుగా ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుకుంటున్నారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో కొన్ని కుటుంబాలు భయాందోళనలతో జీవనం కొనసాగిస్తుంటే, మరికొన్ని కుటుంబాలు రేకులతో చుట్టూ కప్పుకొని ఆ రేకుల మధ్య అయిదారు కుటుంబాలు జీవనం కొనసాగిస్తూ ఈ విధంగా అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు మండల కేంద్రంలోని దళితవాడ ప్రజల దుస్థితిని ప్రభుత్వం గుర్తించి ఇండ్లు లేని వారికి, శిధిలావస్థలో ఉన్న ఇండ్లకు కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, తిరుమలయపాలెం మండల కేంద్రానికి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఆదుకోవాలని రాజకీయాలకు తావు లేకుండా నిష్పక్షపాతంతో, చిత్తశుద్ధితో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న ఆశావాహులు.

# ఆగని ధాన్యం కొనుగోళ్ల రచ్చ



**నిజామాబాద్ :** తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల రచ్చ నడుస్తోంది. కొంటున్నామని ప్రభుత్వం.. రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని ప్రతిపక్షం మాటకు మాటతో డైలాగ్‌వార్‌కు దిగుతున్నాయి. వాస్తవానికి ధాన్యం కొనుగోళ్లు మాత్రం ఆలస్యం అవుతున్నాయి. ఇప్పటికే సగానికిపైగా వడ్లు ప్రైవేటుకు అమ్ముకున్నారు రైతులు. సెంటర్లు ఏర్పాటు చేశారే కానీ ఎక్కడా సరిగ్గా కొనుగోళ్లు జరగడం లేదు. దీనికి ప్రధాన కారణం మిల్లర్లు ధాన్యం తీసుకోవడానికి ముందుకు రావడం లేదట. మిల్లర్లు చేతులెత్తేయడానికి ప్రభుత్వ పాలసీనే ప్రధాన కారణమంటున్నారు.ఈసారి ధాన్యం తీసుకోవడానికి మిల్లర్లకు బ్యాంకు గ్యారెంటీ స్కీమ్ పెట్టింది ప్రభుత్వం. మిల్లర్లు 5 నుంచి 20 శాతం వరకు బ్యాంకు గ్యారెంటీని ఇవ్వాలని చెప్పింది. ఏదో విధంగా బ్యాంకు గ్యారెంటీ ఇద్దామనుకున్నా.. మరో కండిషన్‌కు మాత్రం మిల్లర్లు ఒప్పుకోవడం లేదు. సన్నధాన్యం కూడా కేంద్రం రూపొందించినట్లు అఓఖీ అంటే కస్టమ్ మిల్లింగ్ రైస్ ఇవ్వాల్సిందేనని రూల్ పెట్టింది. క్వింటాల్ ధాన్యానికి అఓఖీ కింద 67 కేజీల బియ్యం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఈ స్కీమ్ దొడ్డు వడ్లకు కుదురుతుంది కానీ.. సన్న వడ్లకు వర్కౌట్ కాదని మిల్లర్లు చేతులెత్తేస్తున్నారు. తెలంగాణ సర్కారు చెప్పినట్లు సన్న వడ్లు తీసుకుంటే.. క్వింటాల్‌కు 58 నుంచి 60 కేజీల బియ్యం మాత్రమే ఇస్తామంటున్నారు మిల్లర్లు.సీఎంఆర్ విషయంలో ప్రభుత్వం ససేమిరా అంటోంది. మిల్లర్లు మాత్రం సీఎంఆర్ ఇవ్వాలంటే క్వింటాల్‌కు 300 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రైస్ మిల్లింగ్ వ్యవస్థ కుప్పకూలుతుందని వాపోతున్నారు. ఈ విషయం కొలిక్కి రాక.. ధాన్యం కొనుగోళ్లు పరిస్థితి గందరగోళంగా మారింది. దీనంతటికి సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహానే కారణమనే చర్చ జరుగుతోంది. ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రతీ ఏటా విడుదల చేసే విధివిధానాలను కూడా ఈసారి చాలా ఆలస్యంగా రిలీజ్ చేశారు.ప్రతీ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ మొదటి వారంలోనే గైడ్‌లైన్స్ ప్రకటిస్తారు. కానీ ఈసారి అక్టోబర్ 28న విధివిధానాలను విడుదల చేశారు. దీనికి తోడు ఈసారి ప్రకటించిన కండీషన్స్‌తో మిల్లర్లు ధాన్యం తీసుకోవడానికి ససేమిరా అంటున్నారు. ఇప్పటి వరకు సన్న ధాన్యం కొనుగోలు చేయకపోవడానికి కమిషనర్ విడుదల చేసిన కండీషన్సే ప్రధాన కారణమమనే చర్చ జరుగుతోంది. ప్రభుత్వం కూడా పూర్తిగా కమిషనర్ డీఎస్ చౌహాన్ మీదనే డిపెండ్ అవుతోందని..అందుకే గ్రౌండ్ రియాలిటీని అంచనా వేయలేకపోతోందన్న టాక్ వినిపిస్తోంది.ధాన్యం కొనుగోళ్ల విషయంలో పరిస్థితి చేయి దాటిపోతుండటంతో సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. ఉమ్మడి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. కానీ ఇప్పటి వరకు మిల్లర్లు ప్రస్తావిస్తున్న సన్న ధాన్యం మిల్లింగ్ విషయంలో స్పష్టత రావడం లేదు. దాంతో కొనుగోళ్ల ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటి వరకు కేవలం 40వేల టన్నులకు మించి ధాన్యం సేకరించలేదు. ప్రభుత్వం మాత్రం ఈసారి 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తామని చెబుతోంది. పరిస్థితి ఇలానే ఉంటే.. 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా సేకరించే పరిస్థితి ఉండదు. దీంతో ప్రభుత్వం చెప్పినట్లుగా రేషన్ కార్డుల మీద సన్న బియ్యం సప్లై కూడా కష్టమే అవుతుంది.